# పదవ తరగతి – సాంఘిక శాస్త్రం APSCERT 100 మార్కుల మాదిరి ప్రశ్నాపత్రం (తె.మీ) జవాబులతో

www.bestsocialteacher.com

## సాంఘిక శాస్త్రం సమున్నతం

**KSV KRISHNA REDDY, GHM,**
**ZPHS, ETHAKOTA.**
**EAST GODAVARI**
**9492146689**
www.bestsocialteacher.com



www.bestsocialteacher.com

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- అడ్మిన్ వాట్సాప్ నెంబరును 9492146689 మీ ఫోన్ కాంటాక్ట్స్ నందు సేవ్ చేసుకోండి. (మీకు అవసరమైన ముఖ్యమైన సందేహాల నివృత్తికొరకు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపు సభ్యులతో గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. కేవలం సబ్జక్టు అంశాలను మాత్రమే చర్చించాలి. అసంబద్ధ స్టిక్కర్లు, ఇమోజీలు, చేతి గుర్తులు పంపరాదు. (మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరును తమ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకుని వారి వాట్సాపు నుండి మాత్రమే వారి వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా వాట్సాప్ నెంబరు) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను.
- బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. మహిళా ఉపాధ్యాయులను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్ధ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు. సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు, దేవుని ఫోటోలు, మతపరమైన వాక్యములు, గ్రూపులో పంచరాదు. హేతు బద్ధమైన శాస్త్రీయమైన అంశాలు చర్చించాలి.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు,ఫోటోలు పోస్ట్ చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో నిజ నిర్ధారణ చేసుకోకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబంధించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం.
- మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరలా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు.
- పదవీ విరమణ పొందినవారు, గ్రూపు నచ్చక గ్రూపును విడిచిపెట్టేవారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరలా చేర్చకుండా ఉండేందుకు.

www.bestsocialteacher.com

**9492146689** www.bestsocialteacher.com

**SAVE ADMIN NUMBER IN YOUR PHONE CONTANTS**



**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN**

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO

**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

సాంఘిక శాస్త్రం సమున్నతం **ZPHS, ETHAKOTA, EAST GODAVARI**

**KSV KRISHNA REDDY, 9492146689**

# SSC PUBLIC EXAMINATIONS - 2022

## సాంఘిక శాస్త్రము: పేపర్ –I & II (Telugu Version)

***MODEL PAPER Released by AP-SCERT***

***(PRINCIPLES OF VALUATION - Prepared by K.Venkata Rao. S.A.(S.S.), M.C.H.School, Kaspa, Vizianagaram)***

**తరగతి : X** **గరిష్ఠ మార్కులు : 100** **సమయం : 3 గం. 15 ని.**

**సూచనలు:**

1. జవాబులు రాయడానికి 3 గంటల సమయం కేటాయించబడింది. దీనికి అదనంగా ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని.ల సమయమం ఇవ్వబడుతుంది.
2. జవాబులన్నిటినీ ప్రత్యేకంగా ఇవ్వబడిన ఆన్సర్ బుక్ లెట్ లో మాత్రమే రాయవలెను.
3. ప్రశ్నాపత్రంలో నాలుగు సెక్షన్లు కలవు.
4. సెక్షన్ IV లో అంతర్గత ఎంపికకు అవకాశం కలదు.
5. 33 వ ప్రశ్నలో A మరియు B (భారతదేశ పటము మరియు ప్రపంచ పటము) రెండింటికీ విడివిడిగా జవాబులు ఇవ్వవలెను.

## SECTION-I

**Note:** www.bestsocialteacher.com **12 x 1 = 12**

1. **అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.**
2. **ప్రతి ప్రశ్నకు 1 మార్కు**

**1. భారతదేశం యొక్క ఏదైనా రెండు ప్రధాన భూ స్వరూపాల పేర్లను తెలపండి.**

**జవాబు:-** 1. హిమాలయాలు 2. గంగా – సింధూ మైదానం 3. ద్వీపకల్ప పీఠభూమి 4. తీరప్రాంత మైదానాలు 5. ఎడారి ప్రాంతం 6. దీవులు

**(ఒక్కొక్క భూస్వరూపానికి ½ మార్కు చొప్పున ఏవైనా రెండు భూస్వరూపాలకు 1 మార్కు)**

**2. తప్పుగా జతపరచబడిన దానిని గుర్తించండి.**

- **ప్రాథమిక రంగము – గనులు**
- **ద్వితీయ రంగము – మత్స్య పరిశ్రమ**
- **తృతీయ రంగము – బ్యాంకులు**

**జవాబు:- ద్వితీయ రంగము – మత్స్య పరిశ్రమ**

**3. మొదటి జతలోని అంశాల మధ్యగల సంబంధం ఆధారంగా రెండవ జతలోని ఖాళీని పూరించండి.**

**భారతదేశపు ఉత్తర భాగము : సమశీతోష్ణ మండలం : : భారతదేశపు దక్షిణ భాగము : ______________**

**జవాబు:- ఉష్ణ మండలము**

4. సింధూనది యొక్క ఏదైనా రెండు ఉపనదుల పేర్లను తెలపండి.

జవాబు:- జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లేజ్

(ఒక్కొక్క ఉపనదికి ½ మార్కు చొప్పున ఏవైనా రెండు ఉపనదులకు 1 మార్కు)

5. 2011 జనాభా లెక్కలననుసరించి క్రింది వానిని జతపరచండి.

| రాష్ట్రము | | జనసాంద్రత |
|---|---|---|
| i) బీహార్ | ( ) | a) 308 |
| ii) అరుణాచల ప్రదేశ్ | ( ) | b) 1106 |
| iii) ఆంధ్రప్రదేశ్ | ( ) | c) 17 |

జవాబు: i – b ; ii – c ; iii – a

6. పాఠశాలలో మధ్యాహ్న బోజన పథకం మొదటిగా ప్రారంభింపబడిన రాష్ట్రము _______________

జవాబు:- తమిళనాడు

7. I.L.O. ను విస్తరించండి.

జవాబు: అంతర్జాతీయ కార్మిక సంఘం

8. యు. యస్. యస్. ఆర్. అనుభవంతో స్ఫూర్తి పొందిన ఇద్దరు భారతీయ నాయకుల పేర్లను తెలపండి.

జవాబు:- యం. యస్. రాయ్, ఠాగూర్, నెహ్రూ

(ఒక్కొక్క నాయకునికి ½ మార్కు చొప్పున ఎవరైనా ఇద్దరు నాయకులకు 1 మార్కు)

9. క్రిందివానిలో గాంధీజీతో సంబంధంలేనిది

www.bestsocialteacher.com

- శాంతిని కోరుతూ అడాల్ఫ్ హిట్లర్ కి లేఖ రాయడం
- క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించడం
- స్వతంత్ర భారతదేశం యొక్క తొలి గణతంత్ర దినం నాడు నిరాహార దీక్షలో గడుపుట

జవాబు:- స్వతంత్ర భారతదేశం యొక్క తొలి గణతంత్ర దినం నాడు నిరాహార దీక్షలో గడుపుట

10. హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ఏ పార్టీ, ఏ రాష్ట్రంలో మొదలు పెట్టింది?

జవాబు:- హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ, తమిళనాడు రాష్ట్రంలో మొదలు పెట్టింది.

11. క్రింది సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నకు జవాబునివ్వండి.

| బ్రిటిష్ రాజు | భారతదేశ అధ్యక్షుడు |
|---|---|
| - వారసత్వంగా వస్తారు<br>- నిర్దిష్ట పదవీకాలం లేదు | - ఎన్నికల ద్వారా వస్తారు<br>- 5 సంవత్సరాల పదవీకాలం |

ప్రశ్న:- భారతదేశాన్ని "గణతంత్రం" గా ఎందుకు పిలుస్తారు?

జవాబు:- భారతదేశ అధ్యక్ష పదవి వారసత్వం కాదు. ప్రజలు పరోక్ష ఎన్నిక ద్వారా అధ్యక్షుడిని 5 సంవత్సరాల పదవీకాలానికి ఎన్నుకుంటారు.

12. రష్యాదేశం విస్తరించి ఉన్న రెండు ఖండాల పేర్లను తెలపండి.

జవాబు:- యూరప్, రష్యా

# SECTION – II

**Note:** 8 x 2 = 16

- **అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.**
- **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు**

13. ఉపరితలవాయు ప్రవాహం శీతోష్ణ స్థితిని ఏవిధంగా ప్రభావితం చేస్తుంది?

జవాబు: 1. ఉపరితల వాయు ప్రవాహాలను జెట్ ప్రవాహాలు అంటారు. $25^0$ ఉత్తర అక్షాంశం వద్ద తూర్పు జెట్ ప్రవాహం ఏర్పడుతుంది.

2. ఇటువంటి జెట్ ప్రవాహం వల్ల చుట్టూ ఉన్న ఉష్ణోగ్రత చల్లబడుతుంది. తూర్పు జెట్ స్ట్రీం (ప్రవాహం) యొక్క చల్లబరిచే ప్రక్రియ వల్ల అక్కడ ఉన్న మేఘాలు వర్షిస్తాయి.

14. తుంగభద్ర నదీ జలాలను పంచుకునే రాష్ట్రాల పేర్లను తెలపండి.

జవాబు: కర్నాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్

15. భారతదేశంలో జనాభా విస్ఫోటనమునకు గల కారణాలను తెలపండి.

జవాబు:- 1. వైద్య సౌకర్యాలు అభివృద్ధి చెందడం వల్ల మరణాల రేటు తగ్గింది.

2. బాల్య వివాహాల వల్ల జనాభా పెరుగుతుంది

3. నిరక్షరాస్యత వలన ప్రజలు కుటుంబ నియంత్రణకు ఇష్టపడటం లేదు.

4. పేదరికం వలన తల్లిదండ్రులు ఎక్కువ మంది పిల్లలను కంటే సంపాదన పెరుగుతుందని భావిస్తునారు.

www.bestsocialteacher.com

**(ఒక్కొక్క కారణానికి 1 మార్కు చొప్పున ఏవైనా రెండు కారణాలకు 2 మార్కులు. సరియైన ఏవైనా ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకోండి)**

**16. "యుద్ధంలో గెలిచిన దేశాలు కూడా దెబ్బతింటాయి" – వ్యాఖ్యానించండి.**

**జవాబు:- 1. యుద్ధంలో గెలిచిన దేశాల సైనికులలో కొంతమందైనా చనిపోతారు.**

**2. గెలిచిన దేశాలు యుద్ధం కోసం చాలా ఖర్చు పెట్టవలసి వస్తుంది.**

**3. యుద్ధ సమయంలో గెలిచిన దేశాలలోని అనేక కర్మాగారాలు, గనులు దెబ్బతినవచ్చు.**

**4. యుద్ధారంగానికి ఆహారాన్ని తరలించడం వలన దేశంలో ఆహారకొరత ఏర్పడవచ్చు.**

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా రెండు పాయింట్లకు 2 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

**17. 1991 ప్రాంతంలో భారత ప్రభుత్వం విదేశీ వ్యాపారము, పెట్టుబడులపై గల పరిమితులను ఎందుకు తొలగించింది?**

**జవాబు:- 1. భారతీయ ఉత్పత్తిదారులు ప్రపంచవ్యాప్త ఉత్పత్తిదారులతో పోటీ పడాల్సిన సమయం వచ్చిందని ప్రభుత్వం నిర్ణయించింది.**

**2. పోటీ ఫలితంగా దేశంలోని ఉత్పత్తిదారులు తమ నాణ్యతను మెరుగుపరచుకోవలసి ఉంటుంది కాబట్టి వాటి పనితీరు మెరుగు అవుతుందని భావించారు.**

3. విదేశీ వ్యాపారము, పెట్టుబడులపై గల పరిమితులను తొలగించడానికి బలమైన అంతర్జాతీయ సంస్థలు మద్దతు ఇచ్చాయి.

(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా రెండు పాయింట్లకు 2 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)

18. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపే ఏవైనా రెండు నినాదాలను రాయండి.

జవాబు:- 1. నోటు కోసం ఓటు – ప్రజాస్వామ్యానికి చేటు


2. నిజాయితీగా వేసిన ఓటు – నిజమైన అభివృద్ధికి చోటు

3. స్వేచ్ఛగా వేసిన ఓట్లు – స్వచ్ఛమైన పాలనకు మెట్లు

(ఒక్కొక్క నినాదానికి 1 మార్కు చొప్పున ఏవైనా రెండు నినాదాలకు 2 మార్కులు. సరియైన ఏవైనా ఇతర నినాదాలను పరిగణనలోకి తీసుకోండి)

19. క్రింది సమాచారాన్ని బార్ గ్రాఫ్ (చిత్తు పటం లో ) చూపండి.

“భారత రాజ్యాంగం 1951 – 60 దశాబ్దంలో 7 సార్లు, 1961 – 70 దశాబ్దంలో 15 సార్లు సవరించబడింది."




www.bestsocialteacher.com

20. క్రింది దేశాలను తూర్పు నుండి పడమరకు అమార్చండి.

అమెరికా, రష్యా, బ్రిటన్, జపాన్

జవాబు:- జపాన్, రష్యా, బ్రిటన్, అమెరికా

## SECTION – III

**Note:** 8 x 4 = 32

- అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
- ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

21. దక్కన్ పీఠభూమి సరిహద్దులను తెలపండి.

జవాబు:- 1. సాత్పురా పర్వతాలు దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దుగా ఉన్నాయి.

2. దక్షిణ సరిహద్దుగా నీలగిరి పర్వతాలు ఉన్నాయి.

3. తూర్పు సరిహద్దుగా తూర్పు కనుమలు ఉన్నాయి.

4. పశ్చిమ సరిహద్దుగా పశ్చిమ కనుమలు ఉన్నాయి.

22. వాతావరణము, శీతోష్ణస్థితుల బేధమేమి?

జవాబు: వాతావరణం, శీతోష్ణస్థితి ల మధ్య తేడాలు:

| **వాతావరణం** | **శీతోష్ణస్థితి** |
|---|---|
| ఏదైనా ఒక ప్రాంతంలో, ఏదైనా ఒక సమయం లో అప్పుడు ఉండే పరిస్థితులను వాతావరణం అంటారు. | ఒక విశాల ప్రాంతంలో ఒక ముప్పై సంవత్సరాల పాటు కనబరిచే వాతావరణ పరిస్థితులను ఆధారంగా చేసుకుని, ఆ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు ఎటువంటి క్రమాన్ని కనబరుస్తాయో అంచనా వేయడం జరుగుతుంది. ఈ విధంగా అంచనా వేసిన వాతావరణ పరిస్థితులను శీతోష్ణస్థితి అంటారు. |
| తక్కువ సమయంలో వాతావరణ పరిస్థితులు **మారుతూ ఉంటాయి.** ఉదాహరణకు ఉదయం బాగా వేడిగా ఉండవచ్చు. మరికొద్దిసేపటిలోనే వర్షం పడవచ్చు. | ఒక సంవత్సరానికి, ఇంకొక సంవత్సరానికి వాతావరణంలో కొద్దిగా మార్పులు చోటుచేసుకున్నా మొత్తం మీద శీతోష్ణస్థితిలో ఏర్పడే **క్రమం మారదు.** |
| వాతావరణం ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజించరు. | శీతోష్ణస్థితి ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజిస్తారు. |
| వాతావరణం లో ముఖ్యమైన అంశాలు : ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, గాలివేగం, గాలిలో తేమ, వర్షపాతం | శీతోష్ణస్థితిలో ముఖ్యమైన అంశాలు : ఉష్ణోగ్రత, వర్షపాతం. |

**(ఒక్కొక్క తేడా కి 2 మార్కులు చొప్పున ఏవైనా రెండు తేడాలకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర తేడాలను పరిగణనలోకి తీసుకోండి)**

**23. తీవ్ర ఆర్థిక మాంద్యం యొక్క ఫలితాలను పేర్కొనండి.**

**జవాబు:- 1.** 1929 – 1939 మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా గిరాకి పడిపోవటం వల్ల ధరలు పడిపోయి ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీన్నే తీవ్ర ఆర్థిక మాంద్యం అంటారు.

2. గిరాకీ తగ్గటంతో ధరలు పడిపోయాయి.

3. దీంతో నష్టాలు వచ్చిన కర్మాగారాలు మూతపడ్డాయి, అనేకమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు.

4. మరికొన్ని కర్మాగారాలకు లాభాలు బాగా తగ్గడం వలన, కార్మికుల వేతనాలను తగ్గించాయి.

5. ఉద్యోగాలు కోల్పోవడం వల్ల, వేతనాలు తగ్గడం వలన ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. గిరాకీ మరింత తగ్గింది.

6. ఈ చక్రీయ పరిణామాల వల్ల పెద్ద ఎత్తున నిరుద్యోగం, నిజమైన ఆదాయాలు తగ్గి ప్రపంచ వ్యాప్తంగా సాధారణ ప్రజలు, ప్రభుత్వాలు కూడా ప్రభావితం అయ్యాయి.

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

**24. విధాన పక్షపాతం (Policy Paralyses) అని దేనిని పిలుస్తారు? వివరించండి.**

**జవాబు:-** . 1. కొన్ని సందర్భాలలో ఏ ఒక్క పార్టీ కూడా సగం కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకోలేదు. అలాంటి సందర్భాలలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇటువంటి ప్రభుత్వాలను సంకీర్ణ ప్రభుత్వాలు అంటారు.

2. దీనర్థం అనేక పార్టీల రాజకీయ సిద్ధాంతాలను, కార్యక్రమాలను కలుపుకొని "కనీస ఒప్పందాలకు" రావలసి వచ్చేది. దాంతో ఏ ఒక్క పార్టీ తన పూర్తి పంథాను కొనసాగించటానికి వీలులేక కొంతవరకు తగ్గించుకోవలసి వచ్చేది.

3. చిన్న పార్టీలు కూడా తమ మద్దతు ఉపసంహరించుకుంటే ప్రభుత్వం పడిపోతుంది కాబట్టి ఎక్కువ ప్రయోజనాలు రాబట్టుకోటానికి ప్రయత్నించాయి.

4. కొన్నిసార్లు దీనివల్ల విధాన పక్షపాతం కూడా సంభవించేది. అంటే ఏదో ఒక భాగస్వామి మద్దతు ఉపసంహరించుకుంటుందన్న భయంతో తీవ్ర మార్పులను తెచ్చే విధానాలను అమలు చేయటానికి సంకీర్ణ ప్రభుత్వం భయపడేది.

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

www.bestsocialteacher.com

**25. స్వాతంత్ర్యం అనంతరం తొలి 30 సంవత్సరాలలో భారతదేశం సాధించిన విజయాలను తెలపండి.**

**జవాబు:- 1. స్థిరమైన ప్రజస్వామ్యం నెలకొల్పబడింది.**

**2. భిన్న ప్రయోజనాలు కలిగిన పార్టీలతో పోటీతో కూడిన బహుళపార్టీ వ్యవస్థ క్రమేపీ రూపొందటం అన్నది నిజమైన విజయం గా పేర్కొనాలి.**

**3.భారతదేశంలో క్రమం తప్పకుండా, భయంలేని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగటమే కాకుండా ప్రభుత్వాలు, నాయకులు మార్పుకి లోనయ్యారు.**

**4. భారత రాజ్యాంగం పౌరహక్కులను ఇవ్వటమే కాకుండా వాటిని కాపాడటానికి వ్యవస్థాగత నిర్మాణం కూడా రూపొందించింది.**

**5. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, కంట్రోలర్ & ఆడిటర్ జనరల్ వంటి స్వతంత్ర వ్యవస్థాగత ఏర్పాట్లతో భారతదేశం చక్కని సంస్థాగత చట్రాన్ని ఏర్పరిచింది.**

**6. పాలనాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించటం కూడా గొప్ప విజయమనే చెప్పుకోవాలి.**

**7. సైనిక దళాలపై పౌర నియంత్రణను ఏర్పరచటం మరొక ముఖ్యమైన విషయం.**

**8. ఐక్యతను, దేశ సమగ్రతను కాపాడి, నిలపటంలో కూడా భారతదేశం విజయవంతం అయ్యింది.**

**9. ఆర్థిక లక్ష్యాల విషయంలో ప్రణాళికా సంఘాన్ని నెలకొల్పటం, సమతుల ప్రాంతీయ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవటం అన్న అంశాలు చెప్పుకోదగినవి.**

10. సమాజంలోని ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల పట్ల నిజమైన శ్రద్ధ కనబరిచారు.

11. ఆహారం కోసం ఇతరులపై ఆధారపడిన స్థితి నుంచి కాలక్రమంలో ఆహార స్వయం సమృద్ధిని సాధించిన స్థితికి దేశం చేరుకుంది.

12. ఇది పరిశ్రమలకు చక్కని పునాదిగా నిలచింది.

(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)

26. జాతీయోద్యమం లో సుభాష్ చంద్ర బోస్ పాత్రను ప్రశంసించండి.

జవాబు:- 1.సుభాష్ చంద్ర బోస్ గొప్ప దేశభక్తుడు. అందుకే తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటిష్ వారితో పోరాడడానికి సిద్ధపడ్డాడు.

2. అతను గొప్ప దౌత్యవేత్త. అందుకే బ్రిటిష్ వారితో యుద్ధం చేయడానికి జపాను సహాయం పొందగలిగాడు.

3. అతడు గొప్ప తెలివైన వ్యక్తి. యుద్ధంలో జపాను వారికి పట్టుబడ్డ బ్రిటిష్ సైన్యంలోని భారతీయ సైనికులను భారత జాతీయ సైన్యంలో చేరేటట్లు ప్రేరేపించాడు.

4. అతడు గొప్ప ధైర్యశాలి. అందుకే బ్రిటిష్ వారి కళ్లుగప్పి భారతదేశం నుండి తప్పించుకొని జర్మనీకి, తరువాత జపాన్ కు వెళ్లగలిగాడు.

(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)

27. క్రింది సమాచారం ఆధారంగా మీ పరిశీలనలను తెల్పండి.

www.bestsocialteacher.com

| ఆయా రంగాలలో ఉపాధి పొందుతున్న కార్మికుల శాతం. | | | |
|---|---|---|---|
| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |

1) 37 ఏళ్ల తర్వాత కూడా ఉపాధి కల్పనలో వ్యవసాయ రంగమే ప్రధానపాత్ర పోషిస్తుంది.


2) వ్యవసాయ రంగం యొక్క వాటా 74% నుంచి 53% కి తగ్గినా ఇంకా ఈ రంగమే ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్నది.

3) పరిశ్రమల రంగం లో ఉపాధి పొందుతున్నవారు 11% నుంచి 22% కి పెరిగారు. అంటే రెట్టింపు అయ్యారు.

4) ఉపాధి కల్పనలో సేవల రంగం యొక్క వాటా 15% నుంచి 25%కి పెరిగింది. అంటే సుమారుగా రెట్టింపు అయింది.

(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)

28. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.




**i) పీడనానికీ, పవనాలకు మధ్య గల సంబంధాన్ని తెలపండి**

జవాబు:- పవనాలు అధిక పీడన ప్రాంతం నుండి అల్ప పీడన ప్రాంతానికి వీస్తాయి.

ii) భారతదేశంలో వీచే రెండు ఋతుపవనాలను తెలపండి. వీటిలో దేశపు అత్యధిక సాంవత్సరిక వర్షపాతానికి కారణమయ్యే ఋతుపవనమేది?

జవాబు:- నైరుతి ఋతుపవనాలు, ఈశాన్య ఋతుపవనాలు (తిరోగమన ఋతుపవనాలు) అనే రెండు ఋతుపవనాలు భారతదేశంలో వీస్తాయి. వీటిలో నైరుతి ఋతుపవనాలవలన అత్యధిక సాంవత్సరిక వర్షపాతం కలుగుతుంది.

www.bestsocialteacher.com

## SECTION – IV

**Note:** **5 x 8 = 40**

- **అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.**
- **ప్రతి ప్రశ్నకు 8 మార్కులు**

29. "2013 జాతీయ ఆహార భద్రతా చట్టం" గురించి వివరించండి.

జవాబు:- 1) 2013 లో భారత ప్రభుత్వం (పార్లమెంట్) జాతీయ ఆహారభద్రత చట్టాన్ని చేసింది.

2) ప్రజలకు ఉన్న ఆహారాన్ని పొందే హక్కును చట్టబద్ధత కల్పించింది.

3) భారతదేశంలోని మూడింట రెండు వంతుల జనాభా కు ఇది వర్తిస్తుంది.

4) తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలలోని ప్రతి వ్యక్తికీ నెలకి సబ్సిడీ ధరకు 5 కిలోల ఆహారధాన్యాలు అందుతాయి

5) పెదవాళ్ళల్లో అత్యంత పేదలకు నెలకు 35 కిలోలు ఇవ్వాలి.

6) కొన్ని సంవత్సరాలపాటు కేంద్రప్రభుత్వం బియ్యం, గోధుమ, చిరుధాన్యాలు వరసగా 3,2,1 రూపాయలకు అందిస్తుంది

7) ఈ చట్టం ప్రకారం అవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా 75 శాతానికి, పట్టణ జనాభా లో 50 శాతానికి ప్రజా పంపిణీ వవస్థ నుండి ఆహార ధాన్యాలను కొనుగోలు చేసే హక్కు ఉంది.

8) ప్రభుత్వం ఆహార ధాన్యాలను అందించే పరిస్థితిలో లేకపోతే ప్రజలు వాటిని కొనుక్కోవటానికి నగదు ఇవ్వాలి.

9) ఈ చట్టం ప్రకారం గర్భిణీ స్త్రీలకూ, పాలిచ్చే తల్లులకు, అంగన్ వాడీకి వచ్చే 1-6 సంవత్సరాల పిల్లలకు, బడికి

వచ్చే 6-14 సంవత్సరాల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టాలి.

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

**(లేదా)**

**భారతదేశం పై శీతోష్ణస్థితి మార్పుల ప్రభావాన్ని గురించి వివరించండి.**

**జవాబు:-** 1. ప్రస్తుతం "సగటు ఉష్ణోగ్రతలు" $2^0$ సెంటీగ్రేడులు పెరుగుతున్నాయి. ఇది చాలా తక్కువలా అనిపించినా, వచ్చే శతాబ్దం ఆరంభం నాటికి దీని కారణంగా సముద్ర మట్టం ఒక మీటరు పెరుగుతుంది.

2. సముద్ర మట్టం పెరగడం వల్ల సముద్ర తీర ప్రాంతాలు ప్రభావితం అవుతాయి. కోట్లాది మందిని ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తుంది. వీళ్ళు తమ జీవనోపాధిని కోల్పోతారు.

3. "ఐలా" తుఫాను కారణంగా 2009 లో "సుందర్ బన్" ప్రాంతం అతలాకుతలం కావటంతో పని వెతుక్కుంటూ 200 గ్రామీణ కుటుంబాలు "కోల్ కతా" లోని "నోనడంగా" అనే ప్రాంతానికి వలస వచ్చారు.

4. వర్షపాతం రీతిలో చాలా మార్పులు రావచ్చు. కొన్ని ప్రాంతాలలో వర్షపాతం చాలా ఎక్కువగా ఉంటే, కొన్ని ప్రాంతాలు వర్షాభావానికి గురికావచ్చు. అంటే వరదలు, కరువులు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. దీనివల్ల వ్యవసాయమూ, ప్రజల జీవనోపాధులు ప్రభావితమౌతాయి.

5. హిమాలయాలలోని హిమపర్వతాలు వేగంగా కరగటం వల్ల చేపల ఆవాసప్రాంతం ప్రభావితమయ్యి మంచి నీటి చేపలు పట్టేవాళ్ళ జీవనోపాధులు ప్రభావితమౌతాయి.

6. వాతావరణ మార్పు అన్నది ప్రపంచస్థాయి లో జరుగుతుంది. కాబట్టి దానివల్ల మనమందరం ప్రభావితమౌతాం.

www.bestsocialteacher.com

7. పెద్ద పెద్ద పట్టణాలలో ఉన్న ప్రజలు వాయుకాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులకు లోనవుతున్నారు.

8. తీవ్రమైన వాతావరణ పరిస్థితులు అంటే భూగోళం వేడెక్కడం వంటి పరిస్థితులు ఏర్పడతాయి.

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

**30. "ఆర్థిక మాంద్యం తరువాత జర్మనీ పరిస్థితిని హిట్లర్ తెలివిగా తనకు అనుకూలంగా వాడుకున్నాడు" – ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ జవాబును సమర్థించుకోండి.**

జ. 1. నేను ఈ వ్యాఖ్యలో ఏకీభవిస్తాను. ఎందుకంటే

1. తీవ్ర మాంద్యం వల్ల అన్నిటి కంటే ఎక్కువగా జర్మనీ దేశం ఎక్కువగా ప్రభావతమైంది.1932 నాటికి పారిశ్రామిక ఉత్పత్తి 1929 తో పోలిస్తే 40 శాతానికి పడిపోయింది.

2.. కార్మికులు ఉపాధి కోల్పోయారు లేదా వేతనాలు తగ్గాయి. నిరుద్యోగుల సంఖ్య 60 లక్షలకు చేరింది.

3. కరెన్సీ విలువ కోల్పోవటంతో మధ్యతరగతి ప్రజలు, ప్రత్యేకించి ఉద్యోగస్తులు, పించను దార్ల పొదుపులు కరిగిపోసాగాయి.

4. వ్యాపారాలు దెబ్బతినడంతో చిన్న వ్యాపారస్తులు, రిటేలు వర్తకులు, స్వయం ఉపాధిలో ఉన్నవాళ్ళు ఎన్నో కష్టాలకు లోనయ్యారు. పెద్ద వ్యాపారస్తులు సంక్షోభంలో ఉన్నారు. వవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవటం వల్ల రైతాంగంలో అధిక భాగం ప్రభావితమయింది.

5. రాజకీయ అస్థిరత్వంతో ప్రభుత్వం, తరువాత ప్రభుత్వాలు కుప్పకూలిపోయి స్థిరమైన పాలన లేకుండా పోయింది.

6. పై పరిస్థితులను హిట్లర్ తమకు అనుకూలంగా మలచుకున్నాడు. అతడు శక్తివంతమైన ఉపన్యాసకుడు. జర్మన్ ప్రజలు దేశాన్ని పునర్నిర్మించగలడని నమ్మారు.

7. ఒక బలమైన దేశాన్ని నిర్మిస్తానని, వర్సయిల్స్ ఒప్పందపు అన్యాయాన్ని రద్దు చేస్తానని, జర్మనీ ప్రజల గౌరవాన్ని తిరిగి నిలబెడతానని హిట్లర్ చెప్పాడు.

8. పని కావాలి అనుకున్న వాళ్ళకి పని, యువతకు బంగారు భవిష్యత్తు కల్పిస్తానని వాగ్దానం చేసాడు.

9. అన్ని విదేశీ ప్రభావాలను తొలగిస్తానని, జర్మనీకి వ్యతిరేకంగా అన్ని విదేశీ కుట్రలను తిప్పికొడతానని హిట్లర్ చెప్పసాగాడు.

10. కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం రెండింటినీ యూదుల కుట్రగా పేర్కొంటూ, ఆ రెండింటినీ తిప్పికొట్టే బలమైన దేశాన్ని నిర్మిస్తానని హిట్లర్ చెప్పసాగాడు.

11. తీవ్ర మాంద్యం, పెట్టుబడి దారీ విధానంతో భయపడిపోయిన మధ్యతరగతికి హిట్లర్ మాటలు ఎంతగానో నచ్చాయి.

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

**(లేదా)**

**భారతదేశంలో బ్రిటిష్ వారు అనుసరించిన "విభజించి పాలించు" విధానం పై వ్యాఖ్యానించండి.**

www.bestsocialteacher.com

**జవాబు:-** . 1. ప్రజలు ఐకమత్యంగా ఉండి ఉద్యమం చేస్తే దానిని అణిచివేయడం కష్టమని బ్రిటిష్ వారు భావించారు. అందువల్ల హిందువులు, ముస్లిముల మధ్య విభేదాలు సృష్టించి ఉద్యమాన్ని బలహీన పరచాలని భావించారు.

2. అనేకమంది భారతీయుల ప్రయోజనాలను కాంగ్రెస్ పట్టించుకోవటం లేదని వాటిని కాపాడాల్సిన భాద్యత తమపైన ఉన్నదని బ్రిటన్ భావించేది. ఇది వివిధ వర్గాల, కులాల, మతాల ప్రజల మధ్య విభేదాలకు దారి తీసింది.

3. ప్రజలపై కాంగ్రెస్ కు ఉన్న పట్టును బలహీనపరచడానికి బ్రిటిష్ ప్రభుత్వం "విభజించి, పాలించు" అనే సిద్ధాంతాన్ని అమలు చేసారు.

4. ఇందులో భాగంగా బ్రిటిష్ ప్రభుత్వం ముస్లిం లీగ్ ప్రణాళికలకు మద్దతు ఇచ్చి, ప్రోత్సహించి కాంగ్రెస్ కి ఇచ్చే ప్రాముఖ్యతను తగ్గించసాగింది.

5. 1909 నుండి ముస్లిం లకు ప్రత్యేక నియోజక వర్గాలను కూడా ఏర్పాటు చేసారు.


6. ఉద్యమాన్ని బలహీన పరచడానికి బెంగాల్ ను 1905 లో తూర్పు బెంగాల్, పశ్చిమ బెంగాల్ గా విభజించింది.

7. బ్రిటిష్ వారు ప్రజలు, రాజుల మధ్య; హిందువులు, ముస్లింల మధ్య, వివిధ కులాల మధ్య, వివిధ సంస్థానాల మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నించింది.

8. ఈ విధంగా హిందువులు, ముస్లిం ల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించి ఉద్యమాన్ని నీరుగార్చడానికి ప్రయత్నించారు.

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

**31. క్రింద ఇవ్వబడిన గ్రాఫ్ ను విశ్లేషించండి.**



www.bestsocialteacher.com

1. పై గ్రాఫు 1988 నుంచి 2011 వరకూ ఇండియా, పాకిస్తాన్ దేశాలు చేసిన సైనిక ఖర్చు గురించి తెలియచేస్తుంది
2. పై గ్రాఫు కి ఆధారం స్టాక్ హోం అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ ప్రచురణలు.
3. 1988 నుంచి 2011 వరకూ భారత దేశ సైనిక ఖర్చు, పాకిస్తాన్ సైనిక ఖర్చు కంటే ఎక్కువగా ఉంది. ఎందుకంటే జనాభా లోనూ, వైశాల్యం లోనూ భారతదేశం, పాకిస్తాన్ కంటే పెద్దది.
4. 2011 లోభారతదేశ సైనిక ఖర్చు రూపాయలలో పాకిస్తాన్ కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, జిడిపి లో శాతంగా భారత దేశ సైనిక ఖర్చు, పాకిస్తాన్ సైనిక ఖర్చు ఇంచుమించు సమానంగా ఉన్నాయి.
5. జిడిపి లో శాతంగా భారత దేశ సైనిక ఖర్చు 1988 లో సుమారు 3.5%, 2011 లో సుమారు 3%. అనగా సైనిక ఖర్చు సుమారుగా స్థిరంగా ఉందని చెప్పవచ్చు.
6. 1988 నుంచి జిడిపి లో శాతంగా పాకిస్తాన్ సైనిక ఖర్చు హెచ్చు తగ్గులకు లోనవుతూ ఉంది. 1988 లో సైనిక ఖర్చు జిడిపి లో సుమారు 6 శాతం ఉండగా అది 2011 నాటికి సుమారు 3 శాతంకి తగ్గింది
7. జిడిపి లో శాతంగా భారతదేశ సైనిక ఖర్చు, పాకిస్తాన్ సైనిక ఖర్చు కంటే 1988 నుంచి 2008 వరకూ తక్కువగానే ఉంది. 2009 నుంచి రెండు దేశాల సైనిక ఖర్చులు జిడిపి లో శాతంగా ఇంచుమించు సమానంగా ఉన్నాయి.

8. రెండుదేశాల మధ్య సరిహద్దు వివాదం ఉన్నందున ఒక దేశం మరొక దేశాన్ని అనుమానిస్తూ సైన్యం పై ఎక్కువగా ఖర్చు చేస్తున్నాయి.

(లేదా)

క్రింది సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, జూలై 28 | 1914 |
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | 1933 |
| రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం | 1939 |
| రష్యాపై జర్మన్ దండెత్తటం | 1941 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | 1945 |
| రెండవప్రపంచయుద్ధంముగింపు,ఆగస్టు | 1945 |

www.bestsocialteacher.com

i) మొదటి ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలయింది? ఎప్పుడు ముగిసింది?

జవాబు: మొదటి ప్రపంచ యుద్ధం 28 జూలై 1914 న మొదలయింది. 1918 లో ముగిసింది.

ii) రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ఏర్పడిన శాంతి సంస్థల పేర్లను తెలపండి.

జవాబు:- మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత నానాజాతి సమితి, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి ఏర్పడ్డాయి.

iii) రెండవ ప్రపంచ యుద్ధమునకు తక్షణ కారణం తెలపండి.

జవాబు:- 1914 జూన్ 28 న ఆస్ట్రియా యువరాజైన "ఆర్చ్ డ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్" ను ఒక సెర్బియన్ ఉన్మాది హత్య చేసాడు. దీంతో ఆస్ట్రియా "సెర్బియా" పై యుద్ధం ప్రకటించింది. "బ్రిటన్. ఫ్రాన్స్, రష్యా కూటమి" లో సెర్బియా ఉండటం వల్ల సెర్బియాకు మద్దతుగా ఆ దేశాలు వచ్చాయి. ఆస్ట్రియా వైపు ఉన్న జర్మనీ, ఇటలీ లు కూడా ఆస్ట్రియాకు మద్దతుగా యుద్ధంలో చేరాయి. ఈ విధంగా మొదటి ప్రపంచ యుద్ధం 1914 జూలై 28 న మొదలైంది.

Iv) బోల్షివిక్ విప్లవం ఏ సంవత్సరంలో సంభవించింది? ఆ విప్లవానికి నాయకత్వం వహించెదవరు?

జవాబు:- బోల్షివిక్ విప్లవం 1917 వ సంవత్సరంలో సంభవించింది? ఆ విప్లవానికి వ్లాదిమిర్ లెనిన్ నాయకత్వం వహించాడు.

32. ప్రస్తుత భూగర్భ జల చట్టాలను ఎందుకు మార్చాలో వివరించండి.

జవాబు:- 1. అనేక రాష్ట్రాలలో భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి, ప్రస్తుత పరిస్థితులకు అనువైనవి కావు. భూగర్భ జలాల వినియోగం నామ మాత్రంగా ఉన్న రోజులలో ఈ చట్టాలు రూపొందించబడ్డాయి.

2. ప్రస్తుతం భూగర్భ జలాలే ప్రజలకు ప్రధానమైన నీటి వనరుగా ఉన్నాయి. అంటే గృహ అవసరాలకు, వ్యవసాయానికి, పారిశ్రామిక అవసరాలకూ భూగర్భ జలాలనే ఎక్కువగా వాడుతున్నారు.

3. భూగర్భ జలాలకు సంబంధించిన పాత చట్టాలలో ఉన్న లోపం ఏమంటే భూమి హక్కుకీ, భూగర్భ జలాలపై హక్కుకీ సంబంధం కలపటం. భూమి పై నుండి భూగర్భ జలాలను తోడుకోవాలి కాబట్టి ఈ నియమాలను రూపొందించారు. భూమి కిందనుంచి తీసిన భూగర్భ జలాలపై ఆ భూమి యజమానికి హక్కు ఉందని భావించారు. దీని అర్థం భూగర్భజలాలపై భూమి ఉన్న వాళ్ళకే హక్కు ఉంటుంది. భూగర్భ జలాల నుండి ఎంత నీటిని తోడుకుంటారన్న దానిపై ఎటువంటి పరిమితి విధించలేదు.

4. నీరు ప్రవహించే వనరు. ఒక యజమాని యొక్క భూమి కింది భాగంలో భూగర్భ జలం ఎక్కువగా ఉంటే, అది ఇతరులకు చెందిన భూమి కింది భాగాల నుంచి ప్రవహించి ఇక్కడకు వచ్చి ఉండవచ్చు. లేదా భూగర్భ జలం తక్కువగా ఉంటే, అది ఇక్కడ నుంచి ఇతరులకు చెందిన భూమి కింది భాగాలలోకి ప్రవహించి వెళ్ళిపోయి ఉండవచ్చు. అందుచేత భూమిపైన యాజమాన్య సరిహద్దులు నిర్ణయించినట్లుగా, భూగర్భ జాలానికి యాజమాన్య సరిహద్దులు నిర్ణయించడం సాధ్యం కాదు.

www.bestsocialteacher.com

5. కాబట్టి భూమి మీద హక్కుకి, భూగర్భ జలాల మీద హక్కుకి సంబంధం లేకుండా చేసే విధంగా ప్రస్తుత భూగర్భ జల చట్టాలను మార్చాలి. భూగర్భ జలాన్ని వాడుకోవడంలో కొన్ని పరిమితులు విధించాలి.

(వివరించే తీరును ఆధారంగా మార్కులు కేటాయించండి)

(లేదా)

భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావాన్ని వివరించండి.

జవాబు:- 1. బహుళజాతి సంస్థలు భారతదేశంలో తమ పెట్టుబడులను పెంచాయి. ఈ సంస్థలు సెల్ ఫోన్లు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్, శీతల పానీయాలు, ఫాస్ట్ ఫుడ్స్ వంటి పరిశ్రమలలోనూ, పట్టణ ప్రాంతాలలో బ్యాంకింగ్ వంటి సేవలలోనూ ఎక్కువ పెట్టుబడులు పెట్టాయి.

2. ఈ ఉత్పత్తుల వల్ల సంపన్నులకు మేలు జరిగింది. వీళ్ళు ఎంచుకోటానికి ఇప్పుడు ఎన్నో వస్తువులు లభించాయి, అనేక ఉత్పత్తులలో నాణ్యత పెరిగి, ధరలు తగ్గాయి.

3. ఈ ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలలో, సేవలలో కొత్త ఉద్యోగాలు ఏర్పడ్డాయి.

4. ఈ ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలకు ముడి సరుకులు అందించే స్థానిక సంస్థలు (కంపెనీలు) కూడా లాభపడ్డాయి.

5. బహుళజాతి సంస్థల వల్ల భారత దేశంలోని కంపెనీలలో పోటీ పెరిగింది. ఈ పోటీ వల్ల అనేక అతి పెద్ద కంపెనీలు లాభపడ్డాయి. వాళ్ళు కొత్త సాంకేతిక విజ్ఞానంలోనూ, ఉత్పత్తి పద్ధతులలోనూ పెట్టుబడులు పెట్టి ఉత్పత్తి ప్రమాణాలను పెంచారు.

6. విదేశీ కంపెనీలతో (బహుళజాతి సంస్థలతో) కలిసి పనిచేయటం ద్వారా కొన్ని భారతదేశ కంపెనీలు లాభపడ్డాయి.

7. ప్రపంచీకరణ వల్ల కొన్ని పెద్ద భారతీయ కంపెనీలు స్వయంగా బహుళజాతి సంస్థలు గా ఎదిగాయి. టాటా మోటార్స్ (వాహనాలు), ఇన్ఫోసిస్ (IT - Information Technology), రాన్ బాక్సీ (మందులు), ఏషియన్ పెయింట్స్ (రంగులు), సుందరం ఫాస్టెనర్స్ (నట్టులు, బోల్టులు) వంటి భారతీయ కంపెనీలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా లావాదేవీలు కకలిగి ఉన్నాయి.

8. ప్రపంచీకరణ వల్ల సేవలు, ప్రత్యేకించి IT తో కూడిన సేవలు అందించే కంపెనీలకు కొత్త అవకాశాలు లభించాయి. డేటా ఎంట్రీ, జమాఖర్చు లెక్కలు, పరిపాలనా సంబంధమైన పనులు, ఇంజనీరింగ్ మొదలైనవి ఇప్పుడు భారతదేశం వంటి దేశాలలో చౌకగా చేసి, అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

9. అయితే అనేక చిన్న ఉత్పత్తి దారులు (చిన్న కంపెనీలు) బహుళజాతి సంస్థలతో పోటీపడలేక నష్టపోయారు.

10. బహుళజాతి కంపెనీలకోసం ప్రభుత్వం కార్మికచట్టాలను సడలించింది. అందువల్ల కార్మికులు నష్టపోయారు. వారి ఉపాధికి, హక్కులకు భంగం కలిగింది.

11. ప్రపంచీకరణ ప్రభావం ఉత్పత్తిదారులు, కార్మికులపై ఒకే రకంగా లేదు.

www.bestsocialteacher.com

**(ఒక్కొక్క పాయింట్ కి 1 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 4 మార్కులు. సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి)**

**33. A) క్రిందివానిని భారతదేశం పటంలో గుర్తించండి**

**1. చెన్నై 2. హిమాలయ పర్వతాలు 3. హిమాచల ప్రదేశ్ 4. కన్యాకుమారి**

**(లేదా)**


**5. అండమాన్ నికోబార్ దీవులు 6. గంగానది 7. థార్ ఎడారి 8. అనైముడి శిఖరం**

**B) క్రిందివానిని ప్రపంచ పటంలో గుర్తించండి**

**1. పోర్చుగల్ 2. పసిఫిక్ మహాసముద్రం 3. పోలండ్ 4. ఇటలీ**


**(లేదా)**

**5. న్యూయార్క్ 6. ఈజిప్ట్ 7. గ్రీస్ 8. నేపాల్**




www.bestsocialteacher.com

www.bestsocialteacher.com




www.bestsocialteacher.com

Prepared by K.VENKATA RAO, S.A.(S.S.), M.C.H.SCHOOL, KASPA, VIZIANAGARAM PH. NO.9247166939

**KSV KRISHNA REDDY, 9492146689**

www.bestsocialteacher.com

# SOCIAL STUDIES GRADING TABLE

FOR LATEST UPDATES IN OUR SUBJECT LOG ON TO

www.bestsocialteacher.com

| GRADE | 10 M | 20 M | 40M | 50 M | 80 M | 100 M | 300 M | 350 M | 600 M |
|---|---|---|---|---|---|---|---|---|---|
| A1 | 10 | 18-20 | 36-40 | 46-50 | 73-80 | 91-100 | 273-300 | 319-350 | 546-600 |
| A2 | 9 | 16-17 | 32-35 | 41-45 | 65-72 | 81-90 | 243-272 | 284-318 | 486-545 |
| B1 | 8 | 14-15 | 28-31 | 36-40 | 57-64 | 71-80 | 213-242 | 249-283 | 426-485 |
| B2 | 7 | 12-13 | 24-27 | 31-35 | 49-56 | 61-70 | 183-212 | 214-248 | 366-425 |
| C1 | 6 | 10-11 | 20-23 | 26-30 | 41-48 | 51-60 | 153-182 | 179-213 | 306- 365 |
| C2 | 5 | 8-9 | 16-19 | 21-25 | 33-40 | 41-50 | 123-152 | 144-178 | 246-305 |
| D1 | 4 | 7 | 14-15 | 18-20 | 28-32 | 35-40 | 105-122 | 123-143 | 210-245 |
| D2 | 0.3 | 0-6 | 0-13 | 0-17 | 0-27 | 0-34 | 0-104 | 0-122 | 0-209 |

www.bestsocialteacher.com

**WHATSAPP GROUP ADMISSION IS RISTRICTED ONLY FOR SOCIAL STUDIES TEACHERS**


సదా సాంఘిక శాస్త్ర సేవలో
కె.యస్.వి. కృష్ణారెడ్డి. జి.హెచ్.ఎం.,
జెడ్.పి.హెచ్.ఎస్., ఈతకోట, రావులపాలెం మండలం,
తూర్పుగోదావరి 9492146689




సాంఘిక శాస్త్రం సమున్నతం

www.bestsocialteacher.com

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక మంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల మధ్య విషయ సంబంధ చర్చ, పరస్పర సందేహ నివృత్తి, పాఠ్యబోధన, మూల్యాంకనం నందు తోడ్పాటు కోసం మన "బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూప్" ఏర్పరచబడింది. ఇందు సాంఘిక శాస్త్ర బోధకులందరూ {మీరు ప్రభుత్వ, ప్రైవేటు} ఏ పాఠశాలలో పనిచేస్తున్నా సభ్యులుగా చేరుటకు అర్హులే. సభ్యులందరూ విషయ సంబంధ చర్చను మాత్రమే గ్రూపులలో చేయవలసినదిగా మనవి. సాంఘిక శాస్త్ర మిత్రులు ఎవరైనా గ్రూపునందు చేరదలచుకుంటే వారి వివరాలు, పేరు, హోదా, పనిచేస్తున్న పాఠశాల, మండలం, జిల్లా వివరాలను అడ్మిన్ వాట్సాప్ నెంబరు 9492146689 కు చేరదలచుకున్న వారి వాట్సాప్ నుండి పంపవలెను.

**KSV KRISHNA REDDY, 9492146689**

# SOCIAL STUDIES

www.bestsocialteacher.com

# DELETED SYLLABUS BY AP SCERT 2021-22

| | |
|---|---|
| VI | TOWARDS EQUALITY |
| VII | MARKETS AROUND US,<br>MUGHAL EMPIRE |
| VIII | MINERALS AND MINING (63-76 PAGES),<br>LAW AND JUSTICE AND A CASE STUDY (173-184 PAGES),<br>UNDERSTANDING POVERTY (192-203 PAGES) |
| IX | TRAFFIC EDUCATION,<br>COLONIALISM IN LATIN AMERIC- ASIA AND AFRICA,<br>CREDIT IN THE FINANCIAL SYSTEM |
| X | SUSTAINABLE DEVELOPMENT WITH EQUITY,<br>PEOPLE AND SETTELEMENT,<br>PEOPLE AND MIGRATION,<br>SOCIAL MOVEMENTS IN OUR TIMES,<br>NATIONAL LIBERATION MOVEMENTS IN COLONIES,<br>RAMPUR A VILLAGE ECONOMY,<br>CITIZENS AND GOVERNMENT |

www.bestsocialteacher.com

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక మంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల మధ్య విషయ సంబంధ చర్చ, పరస్పర సందేహ నివృత్తి, పాఠ్యబోధన, మూల్యాంకనం నందు తోడ్పాటు కోసం మన **"బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూప్"** ఏర్పరచబడింది. ఇందు సాంఘిక శాస్త్ర బోధకులందరూ {మీరు ప్రభుత్వ, ప్రైవేటు} ఏ పాఠశాలలో పనిచేస్తున్నా సభ్యులుగా చేరుటకు అర్హులే. సభ్యులందరూ విషయ సంబంధ చర్చను మాత్రమే గ్రూపులలో చేయవలసినదిగా మనవి. మీ మిత్రులు ఎవరైనా గ్రూపునందు చేరదలచుకుంటే వారి వివరాలు, పేరు, హోదా, పనిచేస్తున్న పాఠశాల, మండలం, జిల్లా వివరాలను అడ్మిన్ వాట్సాప్ నెంబరు 9492146689 కు చేరదలచుకున్న వారి వాట్సాప్ నుండి పంపవలెను. అడ్మిన్ నెంబరు మీ మొబైల్ లో సేవ్ చేసుకోవలెను.

www.bestsocialteacher.com

సదా సాంఘిక శాస్త్ర సేవలో
కె.యస్.వి. కృష్ణారెడ్డి. జి.హెచ్.ఎం.,
జెడ్.పి.హెచ్.ఎస్., ఈతకోట,
రావులపాలెం మండలం,
తూర్పుగోదావరి 9492146689



సాంఘిక శాస్త్ర సమున్నతి

KSV KRISHNA REDDY, 9492146689